నేటి కందం- నేటికి అందం

ఖానువ సమరముతో-వే
ఖ్యానగ యత్నించు బాబరును మార్కొనుచున్
మానిత భారతమునకై
ప్రాణమ్ముల నొడ్డిపోరె రాణా సంగ్రామ్

(16-3-1527 రాణా సంగ్రామ్ సింగ్ బాబరును ఖానువ యుద్ధం లో ఎదిరించిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

ప్రతిపక్షం నేతకు
ప్రబలమైన అనుభవం
చట్టసభలో రోజుంటెనే
సత్ఫలితం సంభవం
ఒక్కసారి హాజరుతో
ఒరిగేదేముండదు
ప్రజల్లోనా విలువింకా
పెరిగేదేముండదు



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ ఆదివారం 16-3-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:175 పేజీలు:6 వెల: రూ.1/-

# జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి - స్పీకర్ కు బీఆర్ఎస్ వినతి



హైదరాబాద్, మార్చి 15: తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. అసెంబ్లీ సభ ప్రారంభమయ్యే మందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు , సుధీర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆయన ఛాంబర్‌కు వెళ్లి కలిశారు. అనంతరం తమ సభ్యుడు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై జగదీశ్ రెడ్డి ఏక వచనంతో ఎక్కడా మాట్లాడలేదని.. ఆయనపై సస్పెన్షన్ వేటు అక్రమం, అన్యాయమని సవివరంగా విన్నవించారు. సభా సంప్రదాయలను కూడా ఎక్కడా ఉల్లంఘించలేదని తెలిపారు. వెంటనే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు.

## అసెంబ్లీలోనూ..

తమ పార్టీ సభ్యుడు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. మిమ్మల్ని అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు సభ ప్రారంభమైన తర్వాత మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక సందర్భంగా మీకు బీఆర్ఎస్ పూర్తి మద్దతును ప్రకటించిందని హరీశ్ చెప్పారు. స్పీకర్ పట్ల గౌరవంగా వ్యవహరించాలని తమకు తమ పార్టీ అధినేత కేసీఆర్ చెపుతుంటారని తెలిపారు. తమ సభ్యులందరికీ మీపై ఎంతో గౌరవం ఉందని చెప్పారు. తమ సభ్యుడు జగదీశ్ రెడ్డి మీ గురించి ఏకవచనంతో మాట్లాడలేదని చెప్పారు. సభలో ఉంటే జగదీశ్ రెడ్డి మాట్లాడేవారని కానీ సస్పెన్షన్ కారణంగా ఆయన సభకు రాలేకపోయారని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని కోరారు. సభలో జగదీశ్ రెడ్డికి మాట్లాడే అవకాశం కల్పించాలని విన్నవించారు.

# త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టబోతున్న భారత వ్యోమగామి సునీత విలియమ్స్

వాషింగ్టన్ మార్చి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ న్)బి;: అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టనున్నారు. నాసా-స్పేస్ ఎక్స్‌లు కలిసి చేపట్టిన క్రూ-10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగామిలతో కూడిన ఫాల్కన్-9 రాకట్ ఈరోజు ఉదయం 4.33 నిమిషాలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 2024 జూన్‌లో సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ మిషన్ క్రూ-9 మిషన్‌లో భాగంగా బోయింగ్ స్టార్‌లైనర్ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. అయితే వీళ్లు వెళ్లిన రాకెట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో? నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బోవ్‌లు తిరిగి భూమి మీదకు వచ్చారు. కానీ, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ అక్కడే ఉండిపోయారు. దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లోనే ఉంటున్నారు. అమెరికాలో రెండోసారి అధికారంలోకి రాగానే సునీతా, బచ్‌ని వెన్కక్కి తీసుకురావాల

# బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణకు మరణ శాసనం - రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 15: కృష్ణా జలాల విషయంలో కేసీఆర్, హరీశ్‌రావులు తెలంగాణ మరణంశాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఇవాళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని తెలిపారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా నీటిని తీసుకుంటామన బీఆర్ఎస్ చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్ట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు. ఏపి సిఎం చంద్రబాబు ముందు కెసిఆర్, హరీశ్ రావులు మొకరిల్లి కృష్ణా జలాలలను ఎపి కి అప్పగించారంటూ మండిపడ్డారు..

## కేసీఆర్‌కు క్షమాపణ చెబుతా..

కృష్ణా జలాల విషయంలో నేడు సభకు వస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందనే కేసీఆర్ మొహం చాటేశారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ రోజైతే సభకు వస్తారో.. ఆ రోజు తాను కృష్ణా జలాలపై చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ఆ చర్చలో తమ తప్పు ఏమైనా ఉందని నిరూపిస్తే.. నిండు అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులకు తాను క్షమాపణ చెబుతానని అన్నారు. కృష్ణ నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిందని ఆరోపించారు.

2022లో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని పచభక్ష పరమాన్నాలు పెట్టారని అన్నారు. రాయలసీమలో ఇవాళ పోతిరెడ్డిపాడు, మాల్యాల, ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేష్ నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా రోజుకు 10 టీఎంసీ నీరు ఆంధ్రాకు అక్రమంగా వెళ్తోన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 60 రోజుల్లో 600 టీఎంసీల కృష్ణా జలాలు పోతే.. మనకు ఏం మిగుతాయని అన్నారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ రూ.57.84 లక్షల జీతం తీసుకున్నారని.. ఇప్పటి వరకు ఆయన కేవలం రెండు సార్లే అసెంబ్లీకి వచ్చారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణ రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారని సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

## వాస్తవాలపైనే ప్రభుత్వం

అబద్ధాల ప్రాతిపదిక కాదు.. వాస్తవాల మీద తాము ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పాటించ లేదని అన్నారు. మహిళా గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్‌ను బీఆర్ఎస్ సర్కార్ అవమానించి విషయం నిజం కాదా అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగం గాంధీ భవన్ కార్యకర్త ప్రసంగంలా ఉందంటూ.. కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని కామెంట్ చేశారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు తాము మేనిఫెస్టో ఇచ్చామని.. అందులో చెప్పినవే అమలు చేస్తూ వన్నామని అన్నారు.

మంత్రివర్గం ఆమోదించిన నిర్ణయాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని.. తమ ప్రభుత్వం విధానాన్ని గవర్నర్ సభలో చెప్పారని పేర్కొన్నారు . అవగాహన లేనివాళు పదేళ్లు మంత్రులుగా చేసినం అని చెప్పుకోవడానికి అనర్హులని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గుండు సున్నా రావడం పక్కా అని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ వాళ్లకు గవర్నర్ అన్నా.. మహిళలు అన్నా గౌరవం లేదని ఆరోపించారు. ప్రజా శ్రేయస్సు కోసం విపక్షాలు సూచనలు చేస్తే తప్పక స్వీకరిస్తామని అన్నారు. రాష్ట్రంలో అప్పుల కారణంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని అన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని పేర్కొన్నారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీమ భరోసా పేరుతో ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు.

సన్న వడ్లకు రూ 500 బోనస్

సన్న వడ్లకు రూ.500 బోనస్సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. గతంతో కేసీఆర్ వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని అన్నారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే రైతులను వరి పండించాలని కోరామన అన్నారు. పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనగోలు చేస్తామంటూ రైతన్నలకు భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అని చెప్పుకున్నారని.. కానీ కాళేశ్వరంలో నీళ్లు లేకపోయినా.. రికార్డ్ స్థాయిలో ధాన్యం పడిందని అన్నారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీరని అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## గోళీలు ఆడేందుకు ఢిల్లీ వెళ్లడంలా

30 సార్లు కాదు 300 సార్లు ఢిల్లీ వెళతానని తేల్చి చెప్పారు రేవంత్ రెడ్డి.. తానేమీ హస్తినకు గోలీలు ఆడేందుకు వెళ్లడం లేదన్నారు. తెలంగాణ హక్కుల కోసం, రావాలసిన నిధుల కోసం కేంద్రంతో మాట్లాడేందుకే వెళుతున్నానని పేర్కొన్నారు.. దేశ ప్రధానిని బడే బాయ్ అంటే తప్పేంటని బిఆర్ఎస్ ను ప్రశ్నించారు.. కేంద్రంతో ఎంత సఖ్యతగా ఉంటున్నా అక్కడి నుంచి ఎటువంటి అనుకూల స్పందన రావడం లేదన్నారు.. తెలంగాణపై వివక్షత ఇప్పటికీ కొనసాగుతుందని అన్నారు రేవంత్ ..

# పథకాల పేర్లు కాదు.. ప్రజల బతుకులు మార్చండి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా డిమాండ్



హైదరాబాద్, మార్చి 15:పథకాల పేర్లు మార్చడం కాదు.. ప్రజల బ్రతుకులు మార్చండి అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగానికి దశ, దిశ లేదని కామెంట్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని అన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలల గడుస్తున్నా.. రుణామాఫీ పూర్తిగా జరగలేదని, ఇచ్చిన హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తన జనగామ నియోజకవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో మొత్తం 127 గ్రామాలు ఉన్నాయని, ఆ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు.

తన నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో అయినా సరే 100 శాతం రుణమాఫీ జరిగినట్లుగా ప్రభుత్వం నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి శపథం చేశారు. అంతేకాదు తాను తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. వంద శాతం రుణమాఫీ చేశామని అబద్ధాలు చెప్పకుండా.. ఇంకా రుణాలు మాఫీ కాని రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో 2 లక్షల డ్రాపౌట్స్ నమోదయ్యాయని చెప్పారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

తెలంగాణ చిహ్నం నుండి కళాతోరణం, చార్మినార్ తీయాలని చూస్తున్నారని మండిపడ్డారు.. వరంగల్ వాళ్ళం ఆత్మగౌరవం ఉన్నోల్లం రాణి రుద్రమ దేవి సాక్షిగా, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాక్షిగా, దొడ్డి కొమురయ్య సాక్షిగా, చాకలి ఐలమ్మ సాక్షిగా, సమ్మక్క సారక్క సాక్షిగా మా ఆత్మగౌరవం కొరకు పోరాడుతాం అని అన్నారు. రాజముద్రలో నుండి కాకతీయులకళాతోరణం, చార్మినార్ మార్చవద్దు.. మారిస్తే మళ్ళీ మేము అధికారంలోకి రాగానే తెచ్చుకుంటాం అని తేల్చి చెప్పారు.

2014లో 1400 రైతుల ఆతమ్మహత్యలు జరిగితే వాటిని తగ్గించుకంటూ 2023 నాటికి 134కు తెస్తే కాంగ్రెస్ వాళ్ళు మళ్లీ 564 రైతుల ఆత్మహత్యలకు పెంచారంటూ గణాంకాలతో వివరించారు.. తెలంగాణ తల్లి సామాన్యంగా ఉండాలని చెప్పే వాళ్ళ కుటుంబ సభ్యులు మాత్రం నిండుగా నగలు వేసుకొని ఉంటారని దెప్పి పొడిచారు. తెలంగాణ తల్లి నుండి బతుకమ్మను వేరు చేయడం అంటే తెలంగాణ బతుకును అవమానిం చినట్టేనని అన్నారు.. ఇక కాంగ్రెస్ సర్కార్ అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని.. జర్నలిస్టులపై కేసులు పెట్టిందని సభ దృష్టికి తీసుకెళ్లారు. అరెస్ట్ అయిన జర్నలిస్ట్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఓటర్ ఐడి కార్డు ఆధార్ తో అనుసంధానం

న్యూ ఢిల్లీ మార్చి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )'ఓటర్ల జాబితా డేటాలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో వోటర్ గుర్తింపు కార్డులను అనుసంధానం చేసే అంశంపై కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి, శాసన వ్యవహారాల కార్యదర్శితో సమావేశాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఓటర్లకు డూప్లికేట్ వోటర్ కార్డు సంఖ్యలు కేటాయించిన కేసులను ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ప్రస్తావిస్తూ, బిజెపికి సాయం చేయడానికే ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాలో అక్రమాలు చేస్తున్నదని ఆరోపించింది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా ఇటీవల లోక్‌సభలో ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేశారు. డూప్లికేట్ కార్డు నంబర్ల అంశం 'వారసత్వంగా వస్తున్నద'ని ఎన్నికల కమిషన్ (ఇసి) పేర్కొంటూ,రానున్న మూడు నెలల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. డూప్లికేట్ నంబర్లు తప్పనిసరిగా బోగస్ ఓటర్లకు సూచిక కాదని కూడా ఇసి స్పష్టం చేసింది. సిఇసి కుమార్ మంగళవారం హోమ్ శాఖ కార్యదర్శి, శాసన వ్యవహారాల విభాగం కార్యదర్శి, యుఐడిఎఐ సిఇఒతో ఈ అంశంపై చర్చిస్తారని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. ఓటర్ల జాబితాలను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానించేందుకు చట్టం అనుమతిస్తోంది. ఆధార్, ఓటర్ కార్డు ఆనుసంధానం ప్రక్రియకు ఎటువంటి లక్ష్యాన్నీ లేదా గడువులనూ నిర్దేశించలేదని ప్రభుత్వం పార్లమెంట్‌లో తెలియజేసింది. ఓటర్ల జాబితాలతో తమ ఆధార్ వివరాలను అనుసంధానించని వ్యక్తుల పేర్లను వోటర్ల జాబితాల్లో నుంచి తొలగించబోరని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కోకాపేటలో అగ్నిప్రమాదం..

హైదరాబాద్, మార్చి 15: నగరంలోని కోకాపేటలో ఈరోజు (శనివారం) సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. జి.ఎ.ఆర్. టవర్స్ రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలి? ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెస్టారెంట్‌లోని పలువురు ఉద్యోగులు గాయపడ్డారు. దీంతో క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే, మంటలు చెలరేగిన రెస్టారెంట్ భవనంలో పలు ఐటీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# ఆయిల్‌పామ్ సాగు రైతులకు లాభదాయకం : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మార్చి 15: : రైతులు వరి, మొక్కజొన్న పంటల సాగుపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ పంటలకు పెట్టుబడితో పాటు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కావునా రైతాంగం తక్కువ నీరు, అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, అదే మనమే ఆయిల్‌పామ్ సాగు చేస్తే రాబోవు రోజుల్లో ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామన్నారు. ఆయిల్‌పామ్ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను, డ్రిప్‌ను ఇస్తుందని.. పంటను కూడా కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు.

చింతకాని మండలంలో నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కాల్వలను, సాగునీరు ఆయకట్టును కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ రైతులతో ముచ్చటించారు. సాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. సాగర్ కాల్వలను కొంతమంది ఆక్రమించుకుంటున్నారని దీనివల్ల రైతులు పొలాలకు వెళ్లే అవకాశం లేకుండా పోతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సాగర్ జలాలను ఈ నెల చివరినాటి వరకు విడుదల చేయడం జరుగుతుందని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. కాల్వలు ఆక్రమణకు గురికాకుండా వెంటనే రోడ్ నిర్మాణం చేపడతామని తెలిపారు .

నాగులవంచ గ్రామంలో నేషనల్ బ్యాంక్, ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రిటైర్డ్ హెచ్‌ఎం అంబటి శాంతయ్య, నన్నక అప్పారావు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ తాసీల్దార్ అనంతరాజును తక్షణమే ఆధార్ సెంటర్ కు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా బ్యాంక్‌కు సంబంధించి బ్యాంక్ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సాగు చేసిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు నాగలవంచలో కొనుగోలు కేంద్రాన్ని ఓపెన్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మధిర ఏడిఏ స్వర్ణ విజయ్ చంద్ర, తాసీల్దార్ కూరపాటి అనంతరాజు, గిరధావర్లు రఘు, జయకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ మల్లేశ్వరి, వ్యవసాయ శాఖ ఏఓ మానస, ఏఈఓ కళ్యాణి, విద్యుత్ శాఖ సిబ్బం ది, మండల నాయకులు కొప్పుల గోవిందరావు, నారపోగు కొండల రావు, తోటకూరి ప్రగతి, చట్టు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి : ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, మార్చి 15: తెలంగాణలోని ఆదిలాబాద , మహారాష్ట్ర సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఇవ్వకుండా నేరాల నియంత్రణ తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం తాంసి పోలీస్ స్టేషన్ ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. మండలంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లునిర్వహిస్తూ , రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవంగా వ్యవహరిస్తూ , రిసెప్షన్ సెంటర్‌లో ప్రతి ఒక్క ఫిర్యాదుని నమోదు చేసుకొని సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, ఫిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోర్టు డ్యూటీ విధులను ఎస్సైలు నిరంతరం పర్యవేక్షిస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. నేరస్థులకు శిక్షలు పడినప్పుడే నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఎస్పీ వెంట ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సై ధడక రాధిక, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష రాసేందుకు వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదరాబాద్, మార్చి 15: పరీక్ష రాసేందుకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో అన్న మృతి చెందగా చెల్లెలికి తీవ్ర గాయాలైన ఘటన జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి జాతీయ రహదారిపై శనివారం జరిగింది. జహీరాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణ్‌కు చెందిన ప్రదీప్(21), అతని చెల్లెలు ఆశ (18) హైదరాబాద్‌లో ఉంటున్నారు.

శనివారం బసవ కళ్యాణ్‌లో పరీక్ష రాసేందుకు బైక్‌పై హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ఈ క్రమంలో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో బైక్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ప్రదీప్ అక్కడికక్కడే మృతిచెందగా, ఆశకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం బీదర్ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ప్రభాకర్ రావు తెలిపారు. వీరిది సొంత గ్రామం బసవ కళ్యాణ్ చెందినవారు.

ఆహ్వానం
తెలంగాణ సారస్వత పరిషత్తు
హైదరాబాద్

ధర్మనిధి సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం

తేది & సమయం : 2025 మార్చి 18, మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు
వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం, పరిషత్తు ప్రాంగణం, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాదు

అధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు

ముఖ్యఅతిథి
డా. జి. చిన్నారెడ్డి గారు
ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రణాళికా మండలి

విశిష్ట అతిథులు
డా. ఎన్. రామచందర్‌రావు, శాసనమండలి మాజీ సభ్యులు
శ్రీ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ గారు
సంయుక్త కార్యదర్శి, జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంస్థ

గౌరవ అతిథులు
డా. తిరుమల శ్రీనివాసాచార్య, ప్రముఖ సాహితీవేత్త
శ్రీ మడుపు ప్రభాకరరావు, కెనడా
శ్రీ బి. గోపాలకృష్ణ

| పురస్కారాలు | సమ్మాన్యులు |
|---|---|
| డా. కె. అంజిరెడ్డి పురస్కారం | బైస దేవదాస్ |
| డా. బి.ఎన్. శాస్త్రి పురస్కారం | ద్యావనపల్లి సత్యనారాయణ |
| డా. తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారం | మౌనశ్రీ మల్లిక్ |
| ఆచార్య మడుపు కులశేఖరరావు పురస్కారం | ఆచార్య గుండెడప్ప కనకయ్య |
| నారపరాజు రాఘవసీత పురస్కారం | టి. శ్రీరంగస్వామి |
| తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారం | డా. తాళ్ళపల్లి యాకమ్మ |
| బూర్గుల రంగనాథరావు పురస్కారం | డా. వి. శంకర్ |

ఈ కార్యక్రమానికి అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

డా. జుర్రు చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు

# టీకా ఔషధంతో జీవితకాల రక్షణ

## (16 మార్చి "జాతీయ టీకా దినోత్సవం" సందర్భంగా)

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 16 మార్చిన "జాతీయ టీకా దినోత్సవం లేదా నేషనల్ వ్యాక్సినేషన్ డే" పాటించుట 1995 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

జాతీయ టీకా దినోత్సవ ఉద్దేశం :

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాలుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిఫ్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్, జపనీస్ ఎన్సెఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి.

జాతీయ టీకా దినోత్సవం–2025 ఇతివృత్తం:

2025 జాతీయ టీకా దినోత్సవ ఇతివృత్తంగా అందరికీ టీకాలు : ఆరోగ్య భవితకు భరోసాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి.

ప్రమాదకర అంటురోగాల కట్టడి, శిశు మరణాలను తగ్గించడం, సామాజిక ఆరోగ్య భాగ్యాలను పెంచడం, చవకగా టీకాలను అందుబాటులో ఉంచడం, సమాజ రోగనిరోధకా శక్తిని పెంచడం లాంటి ప్రధాన లక్ష్యాలతో కొనసాగుతున్న టీకా ఉద్యమాలను ప్రోత్సహించడం, సమాజ చైతన్యానికి పూనుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిద్దాం, టీకాస్త్రంతో ప్రాణాంతక వ్యాధులను తరిమేద్దాం.



–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సిసిఆర్ఏఎస్ వర్క్‌షాప్ ఆయుర్వేద మాన్యుస్క్రిప్ట్‌లను అన్‌లాక్ చేయడానికి పండితులకు శిక్షణ



న్యూఢిల్లీ, మార్చి 15:భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద శాస్త్రాలు నేషనల్ మిషన్ ఫర్ మాన్యుస్క్రిప్ట్స్ , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో, మార్చి 13 నుండి మార్చి 24, 2025 వరకు భువనేశ్వర్‌లోని సెంట్రల్ ఆయుర్వేద పరిశోధన సంస్థ లో "ఆయుర్వేద మాన్యుస్క్రిప్ట్‌లపై లిప్యంతరీకరణ సామర్థ్య నిర్మాణ వర్క్‌షాప్"ను నిర్వహిస్తోంది.

ఇటువంటి కార్యకలాపాల ప్రాముఖ్యతను గుర్తించి,సిసిఆర్ఏఎస్ య ప్రయత్నాలను అభినందిస్తూ, ఆయుష్ మంత్రిత్వ శాఖ కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ ప్రతాపరావు జాదవ్, "భారతదేశపు రాతప్రతి వారసత్వం సాంప్రదాయ జ్ఞానం యొక్క నిధి, మరియు ఆయుర్వేదం ఆధునిక ఆరోగ్య సంరక్షణకు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ ద్వారా, మేము ఈ అమూల్యమైన గ్రంథాలను సంరక్షించడమే కాకుండా, యువ పండితులకు వాటిని డీకోడ్ చేయడానికి మరియు సమకాలీన పరిశోధనలలోకి అనుసంధానించడానికి అధికారం ఇస్తున్నాము" అని అన్నారు."ఈ ప్రయత్నం ఆయుర్వేదాన్ని ప్రపంచ స్థాయిలో పునరుజ్జీవింపజేయడానికి, ఆధారాల ఆధారిత వైద్యంలో దాని ఔచిత్యాన్ని నిర్ధారించడంలో మా నిబద్ధతను బలపరుస్తుంది. అంతేకాకుండా, మాన్యుస్క్రిప్ట్ అధ్యయనాలలో నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా, ప్రజారోగ్య ంలో సాంప్రదాయ జ్ఞానం యొక్క పాత్రను పెంచుతూ ఆయుర్వేద నిపుణులకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాము. ఇటువంటి కార్యక్రమా లు గతాన్ని భవిష్యత్తుతో అనుసంధానించడానికి భారతదేశం యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి, ఆయుర్వేదాన్ని రాబోయే తరాలకు సమగ్ర మరియు శాస్త్రీయ ఆరోగ్య సంరక్షణకు మూలస్తంభంగా మారుస్తాయి."

శాస్త్రీయ సమాజానికి ఈ చొరవ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ, "ఆయుర్వేద మాన్యుస్క్రిప్ట్‌ల లిప్యంతరీకరణ అనేది ఆధునిక శాస్త్రీయ విచారణతో సాంప్రదాయ జ్ఞానాన్ని అనుసంధానించే ఒక ముఖ్యమైన ప్రయత్నం. ఈ గ్రంథాలను విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి యువ పండితులను నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా, మేము ఆయుర్వేద పరిశోధన యొక్క కొత్త తరంగాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఈ చొరవ శాస్త్రీయ జ్ఞానం యొక్క ఆధారాల ఆధారిత ధృవీకరణను మెరుగుపరుస్తుంది, సమకాలీన ఆరోగ్య సంరక్షణ మరియు ప్రపంచ వైద్య పురోగతిలో దాని అనువర్తనాన్ని నిర్ధారిస్తుంది."

భారత ప్రభుత్వ 'జ్ఞాన్ భారత్ మిషన్'తో కలిసి, ఈ వర్క్‌షాప్ భారతదేశ మాన్యుస్క్రిప్ట్ వారసత్వం యొక్క సర్వే, డాక్యుమెంటేషన్ మరియు పరిరక్షణకు మద్దతు ఇస్తుంది. అలఖీయా డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (వైద్య) రబీనారాయణ్ ఆచార్య ఇలా నొక్కిచెప్పారు, "సిసిఆర్ఏఎస్ 5000 కంటే ఎక్కువ వైద్య మాన్యుస్క్రిప్ట్‌లను డిజిటలైజ్ చేసింది మరియు మరెన్నో జాబితా చేసింది. ఒడిశా ఆయుర్వేద మాన్యుస్క్రిప్ట్‌ల నిధిని కలిగి ఉంది. యువ ఆయుర్వేద నిపుణులలో కొత్త ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు భారతదేశ వైద్య వారసత్వాన్ని పునరుజ్జీవింపజేయడానికి ఈ చొరవ ఒక అడుగు."ఈ వర్క్‌షాప్ యువ ఆయుర్వేద పరిశోధకులు మరియు సంస్కృత పండితులకు ఆయుర్వేద మాన్యుస్క్రిప్ట్ లను అధ్యయనం చేయడం, లిప్యంతరీకరించడం మరియు ప్రచురించడంలో శిక్షణ ఇవ్వడం, సమకాలీన పరిశోధన కోసం వాటి విస్తారమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. గొప్ప మాన్యుస్క్రిప్ట్ వారసత్వంతో ఒడిశా ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తుంది మరియు ఈ వర్క్‌షాప్ ఆయుర్వేద జ్ఞానాన్ని సంరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి నైపుణ్యం కలిగిన మానవ వనరుల సమూహాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది. 10 మందికి పైగా ప్రముఖ నిపుణుల మార్గదర్శకత్వంలో ఒడిశా నుండి 30 మంది పండితులు పాల్గొంటారు.

# అహోబిళ నరసింహ స్వామి సన్నిధిలో విజయానంద్

నంద్యాల మార్చి 15, : రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని, అహోబిలంలోని శ్రీ నరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అందరూ బాగుండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఉన్న శ్రీ అహోబిలం నరసింహ స్వామి ఆలయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న విజయానంద్ కు అహోబిలం పీఠాధిపతి ముద్రకర్త కిడాంబి వేణుగోపాలన్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న తరువాత ఆలయంలోని రంగ మండపంలో వేద ఆశీర్వాదం చేశారు. అహోబిలం మఠంలో 46వ పీఠాధిపతి వారిని దర్శించుకున్నారు. విజయానంద్ వెంట జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తేయాలి..

## –పాల్వంచలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ



అమరావతి, మార్చి 15:బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మం జిల్లాలో ఆందోళన జరిగింది. మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాల్వంచలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే సస్పెన్షన్ పై సమరభేరి మోగించిన బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ తీశారు. వనమా నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చకు రాకుండా చిల్లర రాజకీయాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డికి తగదుని ఈ సందర్భంగా వనవ ా అన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు ఎత్తెయ్యడమే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం సిగ్గుచేట న్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, పాల్వంచ మండలాల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి , మాజీ ఎంపీపీలు మడివి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# పద్మ అవార్డులు-2026 నామినేషన్లు ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 15:గణతంత్ర దినోత్సవం, 2026 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డులు–2026 కోసం నామినేషన్లు/సిఫార్సులు మార్చి 15, 2025న ప్రారంభమయ్యాయి. పద్మ అవార్డులకు నామినేషన్లకు చివరి తేదీ జూలై 31, 2025. పద్మ అవార్డులకు నామినేషన్లు/సిఫార్సులు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (https://awards. gov.in) లో ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ విభూషణ్, పద్మ భూషణ్ మరియు పద్మశ్రీ అనేవి దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954లో స్థాపించబడిన ఈ అవార్డులను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. ఈ అవార్డు 'విశిష్ట కృషి'ని గుర్తించడానికి ప్రయత్నిస్తుంది మరియు కళ, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ మరియు ఇంజనీరింగ్, ప్రజా వ్యవహారాలు, పౌర సేవ, వాణిజ్యం మరియు పరిశ్రమ మొదలైన అన్ని రంగాలు/విభాగాలలో విశిష్టమైన మరియు అసాధారణమైన విజయాలు/సేవలకు ఇవ్వబడుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేని వారందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు మరియు శాస్త్రవేత్తలు తప్ప, ఖూజలలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కారు.

# ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం బ్రేక్- రీ సర్వేకు ఆదేశం

హైదరాబాద్, మార్చి 15:ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం బ్రేకుల వేసింది.. తాము రూపొందించిన యాప్ ద్వారా సర్వే నిర్వహంచకపోవడంతో రాష్ట్రం పంపిన 23 లక్షల లబ్దిదారులను తాము గుర్తించబోమంటూ వార్తమానం పంపింది.. కేంద్రం రూపొందించిన గైడ్ లైన్స్ ప్రకారం తిరిగి సర్వే చేసి పంపాలను కోరింది కేంద్రం ..

రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పీఠముడి బిగుసుకుంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. 23 లక్షల దరఖాస్తుదా రులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఆ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేను తాము పరిగణనలోకి తీసుకోబో మని.. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా మళ్లీ సర్వే చేసి వివరాలు అందజేయాలని కేంద్రం తేల్చిచెప్పింది. దీనితో కంగుతినడం రాష్ట్ర ప్రభుత్వం వంతు అయింది. అన్ని లక్షల దరఖాస్తులకు సంబంధించి కేంద్ర యాప్‌తో మళ్లీ సర్వే చేయటం ఇప్పటికిప్పుడు అయ్యే పనికాదు. మరోవైపు ప్రభుత్వం ఇప్పటికే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించింది.. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందితే.. లబ్ధి దారులకు మొదటి విడత సొమ్ము అందజేసేందుకు సిద్ధమైంది. అలాంటిది కేంద్రం పెట్టిన మెలికతో గందరగోళం మొదలైంది.

కేంద్రం నుంచి అందే నిధుల కోసం..

దాదాపు పుష్కర కాలం తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పేరుతో పేదల ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తెలంగాణ పరిధిలో దాదాపు 19 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు. ఇప్పుడు వచ్చే నాలుగేళ్లలో దాదాపు 20 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో వీలైనన్ని నిధులను కేంద్రం నుంచి పొందాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కోరింది. ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తుందనేది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. పైగా ఒక్క ఇల్లు కూడా అనర్హుల చేతికి అందకూడదని, కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అనర్హులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తేలితే నిధులు ఇవ్వబోమని షరతులు పెట్టింది. దీనికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేసింది. కానీ సర్వే విషయంలోనే ఇప్పుడు చిక్కు వచ్చింది.

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకోసం ప్రభుత్వానికి దాదాపు 30 లక్షల దరఖాస్తులు అందాయి. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన పరిశీలనాంశాల ఆధారంగా అధికార యంత్రాంగం ఇటీవలే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి.. 23 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. ఇందులో 19.50 లక్షల మంది సొంత జాగా ఉన్నవారుకాగా.. మూడున్నర లక్షల మంది సొంత భూమి లేనివారు. రాష్ట్రం తాజాగా ఈ వివరాలను కేంద్రానికి అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరింది.

అయితే తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా ఈ సర్వే జరగనందున పరిగణనలోకి తీసుకోబోమని, ఆ మొబైల్ యాప్ ద్వారా మళ్లీ సర్వే చేసి వివరాల జాబితా సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రం ప్రామాణికంగా నిర్ధారించిన అంశాలనే పరిగణనలోకి తీసుకుని సర్వే చేశామని, వివరాల్లో ఎలాంటి తేడా ఉండదని.. దీన్ని గుర్తించి ఆ జాబితాను కేంద్ర ప్రభుత్వ యాప్‌తో అనుసంధానించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయినా కేంద్రం ససేమిరా అంటున్నట్టు తెలిసింది.

దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతా, ద్విచక్ర వాహనాలు, పన్ను చెల్లింపు వంటి వివరాలేవీ లేవని, అవి లేకుండా జాబితా తీసుకోబోమని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇవి పెద్దగా తేడా చూపే అంశాలు కాదని, ఇళ్లను మంజూరు చేసేనాటికి ఆ వివరాలను కూడా అప్‌లోడ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కోరినట్టు తెలిసింది. కేంద్రం సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావంతో ఉన్నా కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

పట్టణ ప్రాంత ఇళ్లకు కేంద్రం యూనిట్ కాస్ట్‌ను రూ.లక్షన్నరగా ఖరారు చేసింది. దీనితో వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పట్టణ ప్రాంత ఖాతా కింద పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా మంజూరు చేసే పట్టణ ప్రాంత ఇళ్లలో 4 శాతాన్ని తెలంగాణకు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఇది చాలా తక్కువని, సంఖ్య మరింత పెంచాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. కానీ స్పష్టత రావాల్సి ఉంది. ఇక గ్రామీణ ప్రాంత ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.73 వేలుగా ఉంది. ఈ నిధులన్నా పొందుదామంటే కేంద్రం పెట్టిన మెలిక కలవరపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. కేంద్రం నుంచి సాయం అందని పక్షంలో మొత్తం నిధులను రాష్ట్రమే భరించాల్సి వస్తుంది. అది పెద్ద భారంగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# సుస్థిరత అనేది ఉమ్మడి బాధ్యత: శ్రీ జోషి

న్యూఢిల్లీ, మార్చి 15:కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మరియు నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ఈరోజు ఇక్కడ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 సందర్భంగా వర్చువల్ ప్రసంగం చేస్తూ, భారత ప్రభుత్వం పర్యావరణ లేబులింగ్ కార్యక్రమాలు, ఈ–కామర్స్ రంగంలో అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారుల రక్షణ, గ్రీన్‌వాషింగ్‌కు వ్యతిరేకంగా నియంత్రణ చట్రాన్ని బలోపేతం చేయడం మరియు వినియోగదారుల ఫిర్యాదు వేదికలు వినియోగదారులను శక్తివంతం చేస్తున్నాయని అన్నారు.

బాధ్యతాయుతమైన వినియోగదారుల విధానాల ద్వారా స్థిరత్వాన్ని పెంపొందించడంలో కేంద్రం ముందంజలో ఉందని ఆయన అన్నారు. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేందర్ మోడీ మాటలను ఉటంకిస్తూ, "భారత ప్రభుత్వం వినియోగదారుల రక్షణపై మాత్రమే కాకుండా వినియోగదారుల శ్రేయస్సుపై కూడా దృష్టి సారిస్తోంది" అని ఆయన అన్నారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిధిలోని వినియోగదారుల వ్యవహారాల శాఖ "సుస్థిర జీవనశైలికి న్యాయమైన పరివర్తన" అనే అంశంపై ఒక వెబినార్‌ను నిర్వహించింది. ఆర్థిక మరియు సామాజిక న్యాయాన్ని రాజీ పడకుండా రోజువారీ వినియోగదారుల ఎంపికలలో స్థిరత్వాన్ని ఏకీకృతం చేయడంపై అవగాహన పెంచడం మరియు సంభాషణను పెంపొందించడం ఈ వెబ్‌నార్ లక్ష్యం.

ఈ సంవత్సరం ఇతివృత్తం స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను వినియోగదారులందరికీ అందుబాటులో ఉంచడం, అందుబాటులో ఉంచడం మరియు సరసమైనదిగా చేయడం అనే అవసరాన్ని ప్రతిబింబిస్తుందని శ్రీ జోషి అన్నారు, అదే సమయంలో ఈ పరివర్తన ప్రజల ప్రాథమిక హక్కులు మరియు అవసరాలను కాపాడుతుందని నిర్ధారిస్తుంది. వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం మరియు కాలుష్యం యొక్క పరస్పరం అనుసంధానించబడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి స్థిరమైన జీవనశైలి కీలకమని ఆయన అన్నారు. ఇది 'సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్' అనే అవకాశాన్ని అందిస్తుంది, ఇది ప్రజలకు మరియు గ్రహానికి ప్రయోజనం చేకూర్చే పరిష్కారాన్ని అందిస్తుంది.

వినియోగదారుల రక్షణ మరియు స్థిరత్వాన్ని పెంపొందించడం పురాతన కాలం నుండి భారతీయ సంస్కృతిలో భాగమని మరియు మా పరిపాలన యొక్క ప్రధాన అంశం అని కేంద్ర మంత్రి అన్నారు.


కోచింగ్ రంగంలో తప్పుదారి పట్టించే ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్లు, గ్రీన్‌వాషింగ్ మరియు తప్పుదారి పట్టించే ప్రకటనల నివారణకు మార్గదర్శకాలను జారీ చేసినందుకు వినియోగదారుల వ్యవహారాల శాఖ మరియు అఖండ ప్రయత్నాలను శ్రీ జోషి ప్రశంసించారు. వినియోగదారుల రక్షణ ఇ–కామర్స్ నియమాలు, 2020ని అమలు చేయడం మరియు ఇ–కామర్స్‌పై వినియోగదారుల రక్షణ కోసం చురుకైన చర్యలు తీసుకోవడం మరియు చొరవలను ప్రారంభించడం కోసం ఆయన విభాగాన్ని అభినందించారు.

వినియోగదారుల రక్షణ దిశగా తీసుకున్న ప్రధాన అడుగుగా సూచించే ఈ–దాఖిల్ పోర్టల్ మరియు ఆ తరువాత ఈ–జాగృతి చొరవను మంత్రి ప్రశంసించారు. నాణ్యత నియంత్రణ ఆర్డర్‌లను గుర్తించడం, బంగారు ఆభరణాల హాల్ మార్కింగ్ మరియు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు లభించేలా నాణ్యత లేని ఉత్పత్తులను రీకాల్ చేయడం వంటి బిఐఎస్ చొరవలను ఆయన మరింత నొక్కి చెప్పారు. 769 ఉత్పత్తులను కవర్ చేస్తూ 180 క్యూసిఓలను జారీ చేసినందుకు బిఐఎస్‌ను ఆయన ప్రశంసించారు మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులు ఉ స్థిరమైన ప్యాకేజింగ్‌ను గుర్తించడానికి మరియు ప్రోత్సహించడానికి ఎకో మార్క్ పథకాలు మరియు ప్యాకేజింగ్ ప్రమాణాలను విజయవంతంగా అమలు చేసినందుకు బిఐఎస్‌ను ప్రశంసించారు.

జాగో గ్రాహక్ జాగో" అనే అవగాహన కార్యక్రమాన్ని మరియు జాగృతి మస్కట్‌ను ప్రశంసించడం ద్వారా వినియోగదారుల అవగాహన యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. స్థిరమైన వినియోగదారు సాధన కోసం తగ్గించడం, పునర్వినియోగం మరియు రీసైకిల్‌ను మన జీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉందని, జీరో–కార్బన్ జీవనశైలి గురించి మాట్లాడిన మహాత్మా గాంధీని అనుసరించడం ద్వారా మరియు రోజువారీ జీవిత ఎంపికలలో అత్యంత స్థిరమైన ఎంపికలను ఎంచుకోవాలని పిలుపునిచ్చిన ఆయన, సమాజం పట్ల వినియోగదారులు తమ భాగస్వామ్య బాధ్యతలను అర్థం చేసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

బుద్ధిహీనమైన మరియు విధ్వంసక వినియోగంతో నిర్వహించబడే ప్రబలంగా ఉన్న 'ఉపయోగం–మరియు–పారవేయడం' ఆర్థిక వ్యవస్థను 'వృత్తాకార ఆర్థిక వ్యవస్థ'తో భర్తీ చేయాలని భావించే మిషన్ లైఫ్ కోసం గౌరవనీయ ప్రధానమంత్రి పిలుపునిచ్చారని, ఇది బుద్ధిపూర్వక మరియు ఉద్దేశపూర్వక వినియోగం ద్వారా నిర్వచించబడుతుంది.

ఈ సందర్భంగా హాజరైన వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ మరియు సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ బి.ఎల్. వర్మ తన ప్రసంగంలో వినియోగదారుల హక్కులను జరుపుకోవడం మరియు వినియోగదారుల హక్కుల రక్షణ కోసం అంతర్జాతీయ వేదికపై ఈ రోజు ప్రాముఖ్యతను కలిగి ఉందని అన్నారు.




# గోదావరి జిల్లాల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్న హరిరామజోగయ్య

అమరావతి, మార్చి 15: ఏళ్ల తరబడి సమగ్ర అభివృద్ధికి నోచుకోని ఉభయ గోదావరి జిల్లాలకు కూటమి ప్రభుత్వం ఏయే పథకాలకు ఎంతెంత ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు హరిరామజోగయ్య డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు ప్రతి ఏడాది ఎంత ఖర్చు చేశారనే దానిపై శ్వేతపత్రం విడుదల చేస్తే ప్రజలు సంతోషిస్తారని సూచించారు. ఈ మేరకు ఆయన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు బహిరంగ లేఖ రాశారు. గుంటూరు, కృష్ణ జిల్లాల్లో రాజధాని పేరిట ఇప్పటికే సుమారు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశారని మరో రూ. 50 వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారని లేఖలో ఆయన తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం శాసనసభ, శాసనమండలి, హైకోర్టు, ప్రభుత్వ కార్యాలయాల కోసం ఖర్చు చేయడం మంచిదేనని కానీ మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

ఉభయగోదావరి జిల్లాలను దత్తత తీసుకుంటానని వారాహి సభలో పవన్ కల్యాణ్ చెప్పారని ఆ జిల్లాల అభివృద్ధి కోసం ఏం చేశారో పవన్ చెప్పాల్సిన అవసరం ఉందని జోగయ్య పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు, రవాణా, పరిశ్రమలు, వ్యవసారం, వ్యాపారం, ఓడరేవులు తదితర అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు.

# ఏపిని నెంబర్ వన్ చేయడమే నా లక్ష్యం - చంద్రబాబు



అమరావతి, మార్చి 15: చివరి రక్తపు బొట్టు వరకు ప్రజలకు సేవ చేస్తానని, రాబోయే 22 ఏళ్లలో ఏపీని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు లో నేడు జరిగిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన పారిశుధ్య కార్మికులతో ముఖాముఖిగా మాట్లాడారు.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రత కోసం వారు చేస్తున్న కృషిని అభినందించారు.. వారందరితో కలసి ఫోటో దిగారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర తన జీవిత లక్ష్యమని చెప్పారు. ప్రజారోగ్యం కోసమే స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర ప్రజలంతా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పరిసర ప్రాంతాలను ప్రతిఒక్కరూ శుభ్రంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపై ప్రతి రోజు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పోస్తుందని, 51 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 2న నాటికి ఎక్కడా చెత్త కనిపించకుండా చేస్తామని, ఆ బాధ్యతను మంత్రి నారాయణకు అప్పగించామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆత్మగౌరవం పేరుతో గతంలో మరుగుదొడ్లు నిర్మాణానికి పిలుపునిచ్చానని చెప్పారు. 4 లక్షల 60 వేల మరుగుదొడ్లను మళ్లీ నిర్మించబోతున్నామన్నారు. ఇప్పటికే 72 వేల మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు చంద్రబాబు వెల్లడించారు.

మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు చంద్రబాబు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని?దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు.

'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయన్నారు చంద్రబాబు. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు..వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం.. పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిద్దాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

హక్కులు కావాలంటే బాధ్యతలు నిర్వహించాలి..

'హక్కులు అడిగే వాళ్లు బాధ్యతగా ఉండాలని, చురుకుగా పని చేసిన వారికి అన్ని దక్కుతాయి అని అన్నారు చంద్రబాబు. గత ముఖ్యమంత్రి ప్రజల్లోకి ఒక్కసారైనా వచ్చారా.. పరదాలు కట్టుకుని మాత్రమే బయటకు వచ్చారు. విమానంలో వస్తే చెట్లను నరికేవాళ్లు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ఒప్పుకునే వాళ్లు కాదు. మాది ప్రజా ప్రభుత్వం. సమస్యలు వినేందుకే నేను వచ్చా. పాలనలో సంస్కరణలు తెస్తాం. రాష్ట్రానికి పది లక్షల కోట్ల అప్పు ఉంది. అప్పుతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోంది. గత సీఎం వైఎస్ జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకవెళ్తున్నాం. పేదల పింఛన్ ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచాం. గతంలో రూ. 200 నుంచి రూ. 2000లకు పెంచాం. దివ్యాంగులకు రూ. 3 వేలు నుంచి రూ. 6వేలు అందజేస్తున్నాం." అని చంద్రబాబు పేర్కొన్నారు.

47 ఏళ్ల క్రితం ఇదే రోజున ..

ప్రజల ఆశీస్సులతో 47 ఏళ్ళ క్రితం ఇదే రోజు, ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశానని తెలిపారు చంద్రబాబు. 41 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్నానని వెల్లడించారు.. 9 ఏళ్ళు సమైక్యాంధ్ర సీయంగా, మొత్తంగా 14 ఏళ్ళకు పైగా సీయంగా ఉన్నా. పదేళ్ళ ప్రతిపక్ష నేతగా చేశారని పేర్కొన్నారు.. ఇది ప్రజలు నాకు ఇచ్చిన గౌరవం ఇదని, అందుకే నా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, తెలుగు వారికి న్యాయం చేయాలనే ఏకైక సంకల్పంతో పని చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అశ్మీ, తణుకు యంయల్ఏ ఆరుమిల్లి రాధాకృష్ణ, యంయల్ఏలు పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, శాసనమండలి మాజీ విప్ అంగర రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ పదవికి కావటి మనోహర్ నాయుడు రాజీనామా

అమరావతి, మార్చి 15:గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా కారణాలు వివరిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఆయన లేఖ రాశారు.. ఆ లేఖలో మేయర్‌కు ఉండాల్సిన కనీస ప్రోటోకాల్ కూడా తొలగించారని, స్టాండింగ్ కమిటీ సమావేశంపై సమాచారం ఇవ్వలేదని కావటి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి అవమానాలు ఎప్పుడూ జరగలేదని, రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని మండిపడ్డారు. తన అనుమతి లేకుండా స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు..

ఏపీలో వైసీపీ అధికారంలో ఉండగా 2021లో కావటి మనోహర్ నాయుడు గుంటూరు నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. కొన్నాళ్లుగా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడుకి, కమిషనర్ పులి శ్రీనివాసులుకు పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులున్నాయి. బుడమేరు వరద సాయం నిధులను దుర్వినియోగం చేశారని ఒకరిపై ఒకరు పరస్పర ఫిర్యాదులు చేసుకునేంత వరకూ పరిస్థితి వెళ్లింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి పులి శ్రీనివాసులు గైర్హాజరు కావడంతో ఈ ఇద్దరికీ ఏమాత్రం పడటం లేదని గుంటూరు నగర ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. వైసీపీ అధికారంలో ఉండగా జరిగిన గుంటూరు మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 57 స్థానాలకు గానూ 48 స్థానాల్లో వైసీపీ కార్పొరేటర్లు, 9 మంది టీడీపీ కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక గుంటూరు సిటీలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. 20 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ఈ పరిణామంతో గుంటూరు నగరంలో టీడీపీ బలం పుంజుకుంది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి : బొంత రాంబాబు



ఖమ్మం, మార్చి 15: జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మధిరలోని సిపిఎం కార్యాలయంలో రైట్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న పంట రైతుల చేతికి వచ్చే సమయం ఆసన్నమైందన్నారు. పంట కొనుగోళ్లకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దళారుల చేతుల్లో రైతాంగం పడకుండా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. లేకపోతే దళారులు రైతులను మోసం చేసి తక్కువ ధర కొంటారన్నారు.

ఈ వేసవిలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటకు చివరి తడులకు నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, చివరి భూముల వరకు సాగునీరు అందడం లేదన్నారు. మొక్కజొన్న పండించే రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడి పెరిగిందని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మందా సైదులు, పాపినేని రామ నరసయ్య, తేలప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.

# 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు

## –సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్..

న్యూ డిల్లీ మార్చి 15 (ఏక ప్రెస్ న్యూస్ );రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తన పాలన ఎలా ఉంటుందో మరోసారి ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారు. అమెరికాను మళ్లీ ప్రపంచంలోనే నంబర్ వన్‌గా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతన్నారు. ఈ క్రమంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. పలు దేశాలపై భారీ స్థాయిలో టారిఫ్‌లు విధించారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను స్వదేశాలకు సాగనంపారు. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు వంటి సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.పలు దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించి.. ఆయా దేశాలపై ప్రయాణ పరిమితులను విధించను నట్లు తెలిసింది. మొదటి గ్రూప్‌లో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటి పది దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారు.ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. ఈ దేశాలపై పాక్షిక ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ దేశాలకు చెందిన పౌరులకు పర్యాటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి.మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు తెలిసింది. ఈ దేశాలు తమ భద్రతా తనిఖీలను మెరుగుపరుచుకునేందుకు 60 రోజుల గడువు ఇస్తారు. ఆ సమయంలో లోపాలన పరిష్కరించుకోవచ్చు. ఒక వేళ ఇచ్చిన గడువులోపు ఆ దేశాలు ఆ ప్రయత్నాలు చేయడంలో విఫలం అయితే.. అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేసే అవకాశం ఉంటుంది. ఈ మేరకు అమెరికా మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే, ట్రావెల్ బ్యాన్‌పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# చదువు సంస్కారాలు ఉజ్వల భవితకు సోపానాలు

**– లయన్ కెప్టెన్ డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి**




హైదరాబాద్, మార్చి 15:విద్యార్థి దశలో చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం నేర్పడం ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులకు కూడా ఎంతో బాధ్యత ఉంటుందని విశ్రా?మత ప్రిన్సిపల్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు అక్షయ పాఠశాల, ఆర్నకొండ–చొప్పదండి నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో యువత విద్యలో ముందంజలో ఉంటూనే వ్యక్తిత్వ వికాసం చేసుకోవాలని సూచించారు. చదువును పాఠశాల బోధిస్తే సంస్కారం నెర్పడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమీప కుటుంబసభ్యులకు కూడా ఎంతో బాధ్యత ఉందని తెలిపారు. తల్లిదండ్రుల జీవన విధానం పిల్లల ఎదుగుదలకు ఒక చక్కటి పాఠం కావాలని సూచించారు. తల్లిదండ్రుల సదలవాట్లు పిల్లలకు అలవడతాయని, సున్నితమైన పిల్లల పెంపకంతో కుటుంబ పెద్దల పాత్ర మరింత ఉంటుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పాఠశాలల్లో తేడా ఏమీ ఉండదని, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. పట్టణ కార్పొరేట్ పాఠశాలలకు పరిమితమైన చక్కటి కార్యక్రమాలను ఆర్నకొండ గ్రామీణ పాఠశాలలో సహితం గ్రాడ్యుయేషన్ డే రూపంలో నిర్వహించడం హర్షదాయకమని, వీటి ద్వారా పిల్లల్లో చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్న నిర్వాహక దంపతులను మనస్ఫూర్తిగా అభినందించారు. విశిష్ట అతిథి ఎస్ శేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు దిశ నిర్దేశనం చేశారు. చైర్మన్ కమ్మటి కనకరాజు , పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభను వేదికపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా తల్లితండ్రుల 60 మంది యుకెజీ విద్యార్థినీలుద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

# నకిలీ వెబ్ సైట్ తో భక్తులకు టోకరా

శ్రీశైలం, మార్చి 15: శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకోవడానికి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. శ్రీశైలంకు వచ్చే భక్తులు వసతి కోసం శ్రీశైలం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఒక మోసం తెరపైకి వచ్చింది. వసతి కోసం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించే భక్తులను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.

కొందరు కేటుగాళ్లు శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్ సైట్ క్రియేట్ చేశారు. ఈ క్రమంలో కొందరు భక్తులు తెలియక ఆ వెబ్ సైట్ లోకి వెళ్లి, డబ్బులు కూడా చెల్లించారు. శ్రీశైలంకు వచ్చిన తర్వాత తాము మోసపోయామనే విషయాన్ని సదరు భక్తులు గుర్తించారు. వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, నకిలీ వెబ్ సైట్ గుట్టురట్టయ్యింది. మరోవైపు ఇలాంటి మోసాలు జరగకుండా ఆలయ అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

# సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు.. బీబీఏ పరీక్షా తేదీల మార్పు

హైదరాబాద్, మార్చి 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ సైకాలజీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ, ఎంఫిల్ ఇన్ రిహాబిలిటేషన్ సైకాలజీ కోర్సుల మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, పీఎస్వైడీ క్లినికల్ సైకాలజీ మొదటి సంవత్సరం రెగ్యులర్, ప్రొఫెషనల్ డిప్లమా ఇన్ క్లినికల్ సైకాలజీ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీబీఏ (రెగ్యులర్) ఐదో సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించినట్లు గతంలో ప్రకటించామని గుర్తు చేశారు. పరీక్షలను అదే తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే ఇతర తేదీలను మార్చినట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

### బీఈడీ పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నవంబర్‌లో జరిగిన బీఈడీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

# సోషల్ వర్క్ కోర్సు ను ఆర్ట్స్ కళాశాల కు తరలించాలి

## – ఏ. బి. వి. పి ఆధ్వర్యంలో వి. సి మరియు రిజిస్ట్రార్ కు వినతి



హైదరాబాద్ మార్చి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల యందు 2004 నుంచి నడుపుతున్న మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ కోర్స్ ను యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల, మెయిన్ క్యాంపస్ తార్నాక కు మార్చాలని అఖిల భారతీయ విద్యార్థి సంఘం (ఏబీవీపీ) ఆధ్వర్యంలో వైస్ ఛాన్సెలర్ ప్రో. యం. కుమార్ గారికీ మరియు ప్రో. నరేష్ రెడ్డి రిజిస్ట్రార్ గారికీ వినతిపత్రం సమర్పించడం జరిగింది. సోషల్ కోర్స్ ప్రారంభం నుంచి పి. జి. కళాశాల లో ఉండటం నేటికీ దాదాపు ఇరవై ఏండ్లు గా సెల్ఫ్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ గా ఉండటం వలన తగిన గుర్తింపు, గౌరవం, అదునాతన లైబ్రరీ, అకాడమిక్స్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .

కానుక తక్షణమే మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ (సంఘ సంక్షేమ శాస్త్రం) కోర్సు బదిలీ చేస్తూ, బడ్జెట్ కోర్సు మార్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జి. జీవన్, అలివేలు రాజు, ధ్రువన్ వృధ్వి బాలకృష్ణ, కదం పాండు రంగా,తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (రి.నెం.569/16)

అరసం జాతీయ అధ్యక్షులు

శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ గారు

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన సందర్భముగా..

ఆత్మీయ సన్మాన సభ

తేదీ 15. 03. 2024 శనివారం, సాయంత్రం 5. గంటలకు

వేదిక : రవీంద్ర భారతి, మినీ కాన్ఫరెన్స్ హాల్, మొదటి అంతస్తు, హైదరాబాద్

స్వాగతం : శ్రీ కె వి ఎల్, కార్యనిర్వాహక కార్యదర్శి, అరసం

సభాధ్యక్షులు : ఆచార్య యస్.వి. సత్యనారాయణ, అధ్యక్షులు, పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

ముఖ్య అతిథి : డా.ఏటుకూరి ప్రసాద్, సంపాదకులు, నవచేతన పబ్లిషింగ్ హౌజ్

గౌరవ అతిథి : శ్రీ చాడ వెంకటరెడ్డి, రచయిత, మాజీ శాసన సభ్యులు

విశిష్ట అతిథి : శ్రీ రియాజ్, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ (డా.పల్లేరు వీరస్వామి రచన వీక్షణాలు వ్యాస సంపుటిని ఆవిష్కరిస్తారు)

సందేశకులు : శ్రీ జూలూరు గౌరీశంకర్, పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి

: శ్రీ వేల్పుల నారాయణ, జాతీయ సహాయ కార్యదర్శి అరసం

: శ్రీ ఆర్వీ రామారావు, అరసం తెలంగాణ గౌరవాధ్యక్షులు

: డా.మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ

: డా. నామోజు బాలాచారి, కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి

: శ్రీ వల్లూరి శివప్రసాద్, ప్ర.కార్యదర్శి,అరసం.ఆం.ప్ర.రాష్ట్రం

: డా.కోయి కోటేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త,విమర్శకులు

వందన సమర్పణ : శ్రీ గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్ర.కార్యదర్శి, హైదరాబాద్ మహానగరం

నిర్వహణ కమిటీ

డా.పల్లేరు వీరస్వామి, అధ్యక్షులు, 9441602605, నాగభూషణం, డి.కమలారెడ్డి, కార్యదర్శి, నిధి, కమిటీ ఉపాధ్యక్షులు, సోమశిల తిరుపాల్

అందరూ ఆహ్వానితులే..

# పెట్రోల్ పోసుకుని ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

వరంగల్, మార్చి 15:బ్యాంకు వారి వేధింపులు తాళలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. వరంగల్ నగరానికి చెందిన చిలుకూరి బ్రదర్స్.. చిలుకూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ పేరిట దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపార, కుటుంబ అవసరాల నిమిత్తం ఓ బ్యాంకు నుంచి అప్పుగా కొంత నగదు తీసుకున్నారు. వ్యాపారం నష్టాల్లో కూరుకుపోవడంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది.

దీంతో బ్యాంకు ఏజెంట్లు చిలుకూరి బ్రదర్స్ ఇల్లు, దుకాణం వద్దకు వస్తూ వారిని వేధించడం మొదలుపెట్టారు. అందరి ముందే అవమానిస్తూ కించపరిచారు. ప్రతిరోజూ ఇబ్బందులు పెడుతూ వేధించారు ఏజెంట్లు. వారి వేధింపులు తాళలేక సదరు కుటుంబ సభ్యులు మొత్తం వరంగల్ చౌరస్తాలో ఆత్మహత్యాయత్నం చేశారు. అంతా కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు.

# ఏఐతో విద్యా ప్రమాణాలు మెరుగు - అదనపు కలెక్టర్ రాంబాబు

నల్గొండ, మార్చి 15: కృత్రిమ మేధతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శనివారం చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐ (కృత్రిమ మేధ) ల్యాబ్ ని జిల్లా విద్య శాఖాధికారి అశోక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన 3, 4, 5 తరగతులలోని సి గ్రేడ్ 10 మంది విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఏఐ భోదన ఎంతో సహాయకారిగా పని చేస్తుందన్నారు.

ఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంఈఓ రమణ, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దయమణి, ఉపాధ్యాయులు పూర్ణ చంద్రశేఖర్, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న మాజీ ఎంపీ.. కుటుంబాన్ని బహిష్కరించిన గిరిజన తెగ

భువనేశ్వర్ మార్చి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఒడిశాకు చెందిన మాజీ ఎంపీ ప్రదీప్ మాఝీ సామాజిక వెలివేతకు గురయ్యారు. భాత్రా గిరిజన వర్గానికి చెందిన ఆయన.. ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నారు. బ్రాహ్మణ కులానికి చెందిన సుశ్రీ సంగీత సాహూను మాజీ ఎంపీ పెళ్లాడారు. కులాంతర వివాహం చేసుకున్న ప్రదీప్ మాఝీపై.. భాత్రా తెగకు చెందిన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఆయన్ను కులం నుంచి బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఆ మాజీ ఎంపీ ఇంట్లో జరిగే వేడుకలకు హాజరుకాబోమని భాత్రా సంఘం తీర్మానించింది.గోవాలో జరిగిన ఓ ప్రైవేటు సెర్మనీలో.. సుశ్రీ సంగీతను మాజీ ఎంపీ ప్రదీప్ పెళ్లాడినట్లు భాత్రా సంఘం పేర్కొన్నది.

ఇటీవల మాజీ ఎంపీకి చెందిన సోదరి సంజూ మాఝీ కూడా పెళ్లి చేసుకున్నదని, ఆమెను ఓ బ్రాహ్మణ వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారని, దీన్ని ఖండిస్తున్నట్లు అఖిల భారతీయ ఆదివాసీ భత్రా సొసైటీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. బ్రాహ్మణ కులస్థులను పెళ్లి చేసుకున్న మాఝీ కుటుంబాన్ని 12 ఏళ్ల పాటు కులం నుంచి వెలివేస్తున్నట్లు ఆ సంఘం తెలిపింది.తమ తీర్మానంలో భాగంగా.. భాత్రా గిరిజన తెగకు చెందిన ఎవరు కూడా .. ప్రదీప్ మాఝీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు వెళ్లకూడదని పేర్కొన్నారు. భాత్రా సంఘం తీసుకున్న నిర్ణయం పట్ల మాజీ ఎంపీ ప్రదీప్ మాఝీ కానీ ఆయన కుటుంబసభ్యులు కానీ స్పందించలేదు. 2009లో నబరంగ్‌పూర్ నియోజకవర్గం నుంచి ప్రదీప్ మాఝీ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ సీటుపై ఆయన ఆ విజయం సాధించారు. అయితే గత ఏడాది ఆయన బీజూ జనతాదళ్ పార్టీలో చేరారు.

# డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అస్సాంలో దోషుల శిక్ష రేటును 5 శాతం నుండి 25 శాతానికి పెంచింది




న్యూఢిల్లీ, మార్చి 15:కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు అస్సాంలోని డెర్గావ్‌లో లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా, అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిస్వా శర్మ, కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మరియు అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు.

కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో, రాబోయే 5 సంవత్సరాల లో, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ అకాడమీలలో లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. అస్సాంకు చెందిన ధైర్య యోధుడు మరియు పురాణగాథ లచిత్ బర్ఫుకాన్ అస్సాంను మొఘలు లపై విజయపథంలో నడిపించారని ఆయన పేర్కొన్నారు. లచిత్ బర్ఫుకాన్ ధైర్యసాహసాలను ఒకప్పుడు అస్సాంకే పరిమితం చేసేవారని, కానీ మోడీ ప్రభుత్వ ప్రయత్నాల కారణంగా, నేడు ఆయన జీవిత చరిత్ర 23 భాషల్లోకి అనువదించబడింది మరియు దేశవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలలో పిల్లల కోసం అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. అస్సాం గొప్ప పుత్రుడి గురించి మొత్తం దేశం తెలుసుకునేలా మరియు అతని నుండి ప్రేరణ పొందేలా చూసుకున్నందుకు అస్సాం ప్రభుత్వాన్ని శ్రీ షా ప్రశంసించారు. లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ రూపంలో నేడు నాటిన విత్తనం ఒక రోజు మర్రి చెట్టుగా ఎదుగుతుందని, మరియు మొత్తం దేశంలో పోలీసింగ్ లక్ష్యానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఇది అస్సాంకు మాత్రమే కాకుండా మొత్తం ఈశాన్యానికి, తీర్థయాత్ర ప్రదేశాలలో కాశీ మాదిరిగానే ఒక అత్యున్నత పోలీసు అకాడమీ అవుతుంది; ఈ ప్రదేశం ఈ ప్రాంతంలో శాంతికి కొత్త ప్రారంభం అవుతుంది.

లచిత్ బర్ఫుకాన్ అకాడమీ మొదటి దశ 167 కోట్ల వ్యయంతో పూర్తయిందని, మూడు దశలకు మొత్తం 1050 కోట్లు ఖర్చు చేయనున్నట్లు శ్రీ అమిత్ షా తెలిపారు. ఈ అకాడమీ అనేక అత్యాధునిక సౌకర్యాలతో కూడి ఉందని, ఇది దేశంలోనే అత్యుత్తమ పోలీస్ అకాడమీగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. గతంలో అస్సాం పోలీసులు శిక్షణ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ గత 8 సంవత్సరాలలో, రాష్ట్ర పాలనలో, అటువంటి పరివర్తన జరిగిందని, ఇప్పుడు గోవా మరియు మణిపూర్ నుండి 2,000 మంది పోలీసు సిబ్బంది ఈ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందారని ఆయన హైలైట్ చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అస్సాం ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కేంద్ర హోం మంత్రి అన్నారు. గత 10 సంవత్సరాలలో, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో, అనేక శాంతి ఒప్పందాలు కుదిరాయని ఆయన ప్రస్తావించారు: 2020లో అస్సాం-బోడోలాండ్ ఒప్పందం, 2021లో కర్బీ ఆంగ్లాంగ్ ఒప్పందం, 2022లో గిరిజన శాంతి ఒప్పందం, మరియు 2023లో ఉల్ఫా, అస్సాం-మేఘాలయ మరియు అస్సాం-అరుణాచల్ ఒప్పందాలు. మోడీ ప్రభుత్వం చేసిన ఈ శాంతి ఒప్పందాల ఫలితంగా, 10,000 మందికి పైగా యువకులు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలోకి చేరారని శ్రీ షా పేర్కొన్నారు. ఒకప్పుడు ఉద్యమాలు, తిరుగుబాటు మరియు తుపాకీ పోరాటాలకు ప్రసిద్ధి చెందిన అస్సాంలో, 27,000 కోట్ల విలువైన సెమీకండక్టర్ పరిశ్రమను స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

అస్సాంలో ఇటీవల జరిగిన అడ్వాంటేజ్ అస్సాం 2.0 అనే పెట్టుబడి మరియు మౌలిక సదుపాయాల సమావేశం గురించి శ్రీ అమిత్ షా మాట్లాడుతూ, 5.18 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదిరాయని, ఈ అవగాహన ఒప్పందాలలో ఎక్కువ భాగం క్షేత్రస్థాయిలో అమలు చేయబడతాయని అన్నారు. అస్సాం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం 3 లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తీసుకువస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 8 లక్షల కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులు అస్సాం యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని ఆయన నొక్కి చెప్పారు.

గత ప్రభుత్వ పాలనలోని 10 సంవత్సరాలలో, అస్సాంకు 1.27 లక్షల కోట్ల వికేంద్రీకరణ గ్రాంట్ మరియు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లభించిందని, దీనిని ప్రధానమంత్రి మోడీ 10 సంవత్సరాలలో 4.95 లక్షల కోట్లకు నాలుగు రెట్లు పెంచారని కేంద్ర హోం మరియు సహకార మంత్రి అన్నారు. గత ప్రభుత్వాలు అస్సాంను చాలా సంవత్సరాలుగా అల్లర్ల మంటల్లోకి నెట్టాయని, గ్రాంట్లు ఇవ్వలేదని, సరైన విద్యా వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాయని, మౌలిక సదుపాయాలను నిర్మించలేదని, శాంతిని కాపాడలేదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మోదీ పదేళ్ల పదవీకాలంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని, శాంతి నెలకొందని, వివిధ పరిశ్రమలు స్థాపించబడ్డాయని శ్రీ షా అన్నారు. 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవున్న 10,000 కోట్ల విలువైన భారత్ మాల ప్రాజెక్టుతో సహా మోదీ ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు.

# నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నాలుగేళ్ల చిన్నారి అదృశ్యం

నిజామాబాద్, మార్చి 15: నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రెండు రోజుల క్రితం నాలుగేళ్ల చిన్నారి అదృష్టమైందని రైల్వే ఎస్సై సాయి సాయి రెడ్డి వెల్లడించారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి చెందిన మహేందర్ సింగ్ అనే వ్యక్తి తన భార్య నలుగురు పిల్లలతో కలిసి నాందేడ్ వెళ్లేందుకు ఈనెల 13వ తేదీ సాయంత్రం నిజామాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.


నాందేడ్ వెళ్లేందుకు దేవగిరి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ లో ఎక్కిన మహేందర్ సింగ్ కొంత సేపటి తరువాత తన కూతురు సోనమ్ కౌర్ (4) తమతో పాటు లేదని గుర్తించాడు. వెంటనే రైలు మొత్తం వెతికినా పాప జాడ తెలియలేదు. తండ్రి రైల్వే పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎవరికైనా చిన్నారి కనిపిస్తే యం రవి కుమార్, ఎస్‌హెచ్‌వో, రైల్వే పోలీస్ స్టేషన్, నిజామాబాద్. 87126-58591 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# కురుమర్తి రోడ్డులో టాటా ఏస్ వాహనం దగ్ధం

నల్గొండ, మార్చి 15:ప్రమాదవశాత్తు ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వల్ల టాటా ఏస్ ట్రాలీ వాహనం దగ్ధమైంది. ఈ ఘటన శనివారం కట్టంగూర్ లోని కురుమర్తి రోడ్డులో జరిగింది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. కురుమూర్తి గ్రామంలో బర్రెలను లోడ్ చేసుకుని వచ్చేందుకు కట్టంగూర్‌కు చెందిన ఏనుగు కృష్ణ తన టాటా ఏసీ వాహనంతో బయల్దేరాడు.

మార్గమధ్యంలోని సత్యనారాయణ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా ఇంజిన్ లో మంటలు ఏర్పడి వాహనాన్ని చుట్టుముట్టాయి. గమనించిన కృష్ణ వెంటనే వాహనం నుంచి దిగి ప్రాణాలు కాపాడుకుని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాడు. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి వేసినా ఫలితం లేకుండా పోయింది. అప్పు చేసి వాహనం కొనుగోలు చేసినట్లు, అది ఇప్పుడు పూర్తిగా కాలిపోవడంతో తనకు ఉపాధి లేకుండా పోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..



హైదరాబాద్, మార్చి 15:మాదకద్రవ్యాలకు చదువుకునే పిల్లలు దూరంగా ఉండాలని తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ నర్సింగ రావు సూచించారు. శనివారం సోమాజిగూడలోని రాజ్ భవన్ హైస్కూల్లో టీన్యాబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింగ రావు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించాలని, వారి దినచర్యను గమనిస్తూ ఉండాలన్నారు. ఎవరైనా మాధకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్లయితే వెంటనే 1908 నంబరుకు సమాచారం అందించాలన్నారు.


ఈ కార్యక్రమంలో టీన్యాబ్ కోఆర్డినేటర్ కల్యాణి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు, విద్యాశాఖ సెక్టార్ అధికారి కనీస్ ఫాతిమా, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయులు వీర్కొండ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారిస్ ఇవాల్యుయేటింగ్ లీగల్‌కు హాజరైన త్రిపుర జస్టిస్ అమర్నాథ్ గౌడ్



హైదరాబాద్ మార్చి 15 (ఎక్స్‌ప్రెస్ న్యూస్): గచ్చిబౌలి బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఇవాల్యుయేటింగ్ లీగల్ అండ్ పర్సనల్ సక్సెస్ కార్యక్రమానికి త్రిపుర జస్టిస్ అమర్నాథ్ గౌడ్ మరియు జస్టిస్ ఈశ్వరయ్య హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సత్సంగంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయవాద వ్యవస్థ గురించి, న్యాయవాదుల ప్రాముఖ్యత మరియు నేటి సమాజంలో న్యాయవాదుల పాత్ర గురించి ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం లో సీనియర్ అడ్వకేట్ సంతోష్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్ గౌడ్ అడ్వకేట్, జగదీశ్వర్ గౌడ్ అడ్వకేట్, కృష్ణ అడ్వకేట్, వై భగవంతరావు పాల్గొన్నారు

# నవీన ఆవిష్కరణలకు మూలం గణితశాస్త్రం : ప్రిన్సిపాల్ నర్సయ్య



నిజామాబాద్, మార్చి 15: మానవ జీవితం లెక్కలతో ముడిపడి ఉందని, పుట్టుక మొదలు కడ వరకు గణితమే మనిషి జీవితమని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య అన్నారు. అంతర్జాతీయ గణిత దినోత్సవం 9 మాథ్స్ పై దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు పై ఆకృతిలో కూర్చొని గణితశాస్త్ర ఆకాంక్షను తెలియపరిచారు.

ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక క్రమశిక్షణన, దృఢత్వాన్ని ప్రోత్సహిస్తూ ఆధునిక సాంకేతిక పోటీ ప్రపంచంలో నవీన ఆవిష్కరణలకు మూలము గణితశాస్త్రమని అన్నారు. గణితశాస్త్రంలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉండే వివిధ భావనలలో ఒకటి పై అని, వృత్తం యొక్క చుట్టుకొలత దాని వ్యాసం యొక్క గణిత నిష్పత్తి అని అన్నారు. వృత్తం యొక్క వైశాల్యాన్ని గణించడంలో ఇది ముఖ్యమైన స్థిరాంకమని, దీని విలువ 3.14159 అని అందువలన మార్చ్ 14న అంతర్జాతీయ గణిత దినోత్సవం జరుపుతారన్నారు.

గణితశాస్త్ర ప్రాముఖ్యత గుర్తించి ప్రోత్సహించుటకు మేధావులు, గణిత ఔత్సహికులు చేస్తున్నా కృషి వేల కట్టలేదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పై విలువ వంద దశాంశాల వరకు లెక్కించి, పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# రామేశ్వరం బండ, గ్రామం, ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

**-ఇండ్ల నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాలి.**

**-నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.**



సంగారెడ్డి మార్చి 15(నేటి నిజం ప్రతినిధి) పటాన్చెరువు మండలం, రామేశ్వరం బండ, గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొందిన మహిళా మేస్త్రీలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన సిమెంట్ ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు లబ్ధిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు నిర్మాణం పనులను పరిశీలిస్తూ నిర్మాణం పనులు నాణ్యత జరిగేలా చూడాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా

గృహ నిర్మాణ సంస్థ,పి డి చలపతి రావు, తహసీల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ అయినా ముక్కు నేలకు రాస్తా

**-బీఆర్ఎస్ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

హైదరాబాద్ మార్చి 15 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ ); ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం, ఇక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, తన జనగామ నియోజకవర్గంలో మాత్రం ఎక్కడా 100 శాతం రుణమాఫీ కాలేదని చెప్పారు. తన నియోజకవర్గంలో మొత్తం 127 గ్రామాలు ఉన్నాయని, ఆ 127 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో 100 శాతం రుణమాఫీ కాలేదని అన్నారు.తన నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో అయినా సరే 100 శాతం రుణమాఫీ జరిగినట్లుగా ప్రభుత్వం నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి శపథం చేశారు. అంతేకాదు తాను తన ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. వంద శాతం రుణమాఫీ చేశామని అబద్ధాలు చెప్పకుండా.. ఇంకా రుణాలు మాఫీ కాని రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యాశాఖలో డ్రాపౌట్స్ పెరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో 2 లక్షల డ్రాపౌట్స్ నమోదయ్యాయని చెప్పారు. విద్యాసంస్థలకు నిధుల కేటాయింపులో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

# బోధనలో కృత్రిమ మేధా వినియోగం వల్ల విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మార్చి 15(నేటి నిజం ప్రతినిధి)కృత్రిమ మేధా ఆధారిత బోధనా అభ్యసన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ముత్తంగి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అభ్యసన ప్రక్రియ లో కృత్రిమ మేధాను వినియోగించడం వల్ల బోధన సులువు అవుతుందని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని అన్నారు. బోధన అభ్యసన ప్రక్రియ లో నూతన పద్ధతుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ముత్తంగి ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధా ఆధారిత బోధన అభ్యసన ప్రక్రియలను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 33 పాఠశాలల్లో ఈరోజునుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . చదువులో వెనుకబడిన విద్యార్థులకు అందరితోసమానంగా చదువుకునే సామర్థ్యాన్ని అందించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు . ఈ పథకం అమలు చేయనున్న జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం మరియు హెడ్సెట్లు అందించడం జరిగిందన్నారు. ఈ పథకం విజయవంతం గా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలపై సమీక్షించారు. తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు . పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫారం మధ్యాహ్న భోజనం కంప్యూటర్ విద్య ఇంటరాక్టివ్ ఫ్లాంట్ ప్యానెల్స్ ద్వారా విద్య బాలికలకు ఆత్మరక్షణకు కరటి లాంటి విద్యలు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ అందజేయడం తదితర సౌకర్యాలు గురించి కలెక్టర్ విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు .

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీమతి ఎమ్ అనురాధ సీఎంవో కే వెంకటేశం మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు సభ్యులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బండారు వివాహమహోత్సవ కార్యక్రమంలో వైరా ఆత్మకమిటీ చైర్మన్



ఖమ్మం, మార్చి 15: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల గ్రామంలో బండారు మల్లికార్జున్ కుమార్తె తనూజ-రాజేష్ ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, తూము అప్పారావు, రాయల నాగేశ్వరరావు, పవన్ రావు, తాటిపల్లి శ్రీను, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, వెంకటేశ్వర్లు, ప్రసాద్, సురేష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
కుసుమ ధర్మన్న కళాపీఠం
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సంయుక్త ఆధ్వర్యంలో
కుసుమ ధర్మన్న గారి జయంతి సందర్భంగా
కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవనసాఫల్య పురస్కారాల ప్రదానం
"కుసుమ ధర్మన్న రచనలు - సాహితీ సమాలోచన" &
"కుసుమ ధర్మన్న కవనభేరి" పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం
తేది : 16-03-2025, ఆదివారం, ఉ॥ 9.30 గంటలకు
వేదిక : రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్
పురస్కార గ్రహీతలు
ప్రజావాగ్గేయకారులు, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత
శ్రీ గోరేటి వెంకన్న, శాసనమండలి సభ్యులు
సభాసామ్రాట్, కళారత్న, ప్రఖ్యాత కవి
డా॥ బిక్కి కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు
ఉ॥ 9.30 ని॥ల నుండి మ॥ 1 గంట వరకు
ముఖ్య అతిథి : పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, మాజీ చైర్మన్, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ
సభాధ్యక్షులు : డా॥ కోయి కోటేశ్వరరావు, తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్.
విశిష్ట అతిథులు : శ్రీ కె.శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ ఎడిటర్
డా॥ జల్లి విద్యాధర్, విశ్రాంత ఐ.ఆర్.ఎస్. అధికారి
డా॥ తరపట్ల సత్యనారాయణ, నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమండ్రి
డా॥ ర్యాలి శ్రీనివాస్, తెలుగు శాఖ అధ్యక్షులు, వి.ఎస్.ఎమ్.కళాశాల, రాంచంద్రాపురం
ఆత్మీయ అతిథులు : ఆచార్య టి.గౌరీశంకర్, పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
శ్రీ బైసా దేవదాస్, నేటినిజం పత్రిక సంపాదకులు
నిర్వహణ
డా॥ రాధా కుసుమ
కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్‌పర్సన్
99892 41319
సమన్వయం
బడేసాబ్ పి.
కుసుమ ధర్మన్న కళాపీఠం కార్యదర్శి

